అన్నపూర్ణ దేవిగా అమ్మవారు


మానుకోట స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో కూరగాయలతో అలంకరణ

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మానుకోట జరుగుతున్నాయి. జిల్లా అంతటా మూడో రోజు శనివారం అన్నపూర్ణ అవతారంలో అమ్మవారిని అలంకరించారు. ఆయా మండపాల వద్ద అమ్మవారిని వేలాదిగా భక్తులు సందర్శించి పూజలు చేశారు. పలుచోట్ల అభిషేకాలు నిర్వహించారు.

– న్యూస్‌టుడే యంత్రాంగం

మరిన్ని చిత్రాలు 15లో

పండగ ప్రత్యేకం.. సంప్రదాయాల మమేకం

దసరా, సద్దుల బతుకమ్మ పండగల పేర్లు చెబితే ఎక్కడలేని సంతోషం కలుగుతుంది... ఎక్కడెక్కడో స్థిరపడినవారంతా.. సొంతూళ్లకు సంతోషంగా తరలివస్తారు.. బడులు, కళాశాలలకు సెలవు రావడంతో పిల్లలంతా అమ్మమ్మ, నానమ్మ ఇళ్లకు వచ్చి హాయిగా ఆటలాడతారు.. ఎంగిలిపూల బతుకమ్మ మొదలుకొని దసరా వరకు పల్లెల్లో బోలెడంత సందడి కనిపిస్తుంది. మహిళలంతా గుళ్లల్లో, చెరువు కట్టల వద్ద బతుకమ్మ ఆటపాటలతో అలరిస్తారు. ఇక ఓరుగల్లు ప్రాంతంలో ఈ పండగను కొన్ని ఊళ్లల్లో మరింత ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు.. ఆ విశేషాలతో 'ఈనాడు' కథనమిది..

–ఈనాడు, వరంగల్

అదిగదిగో మా ఊరు..
దసరా వచ్చిందంటే దాని తీరేవేరు..
అన్నాతమ్మీ అంటూ ఆత్మీయ పలకరింపులు
వదినా మరదళ్ల నవ్వుల తుళ్లింతలు..
గునుగు తంగేడు సోయగాలతో బతుకమ్మ ఆటలు..
ఉయ్యాలో.. రామ ఉయ్యాలో.. అంటూ ఆడపడుచుల పాటలు..
బంతి పూలు, మామిడాకులతో స్వాగతం పలికే గుమ్మాలు..
కమ్మని పిండివంటలతో ఇంటింటా ఘుమఘుమలు..
పట్టు పరికిణీల్లో సందడిచేసే పడుచు పిల్లలు..
జమ్మిచెట్టు వద్ద ఆత్మీయ ఆలింగనాలు..
అందుకే పట్నంవారంతా పల్లెబాట పడతారు..
ఎవరికివారు.. ఊళ్లల్లో
'ప్రత్యేకత'ను చాటుతున్నారు.

ఆదివారం ప్రత్యేకం


ఉప్పొంగే దేశభక్తి



దేశమంతా పంద్రాగస్టు, 26 జనవరి, తదితర రోజుల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. మహబూబాబాద్ జిల్లా గార్లలో మాత్రం దసరా రోజున నెలవంకను పోలిన జెండాను ఎగురవేయడం ఆనవాయితీగా వస్తోంది. గార్లలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న క్రమంలో ఆ వీధిని జెండా బజారుగా పిలుస్తున్నారు. పండగ రోజు పంచాయతీ నుంచి ఊరేగింపుగా జెండాను తీసుకెళ్లి మసీదు సెంటర్‌లో ఎగురవేస్తారు. అనంతరం తూర్పాంజనేయ స్వామి ఆలయంలో శమీ పూజ చేస్తారు.

సరిహద్దు నుంచి సొంతూరుకు

వరంగల్ జిల్లా నర్సంపేటలో అన్ని ప్రాంతాల్లోలాగే వేడుకలు ఎంతో ఉత్సాహంగా చేస్తారు. హైదరాబాద్, వరంగల్ తదితర ప్రాంతాల్లో స్థిరపడ్డవారే కాదు సరిహద్దులో ఉన్న సైనికులు తప్పకుండా వస్తారు.. నర్సంపేటకు చెందినవారు సుమారు 30 మందికిపైగా సైన్యంలో సేవలందిస్తున్నారు.



భారీ రావణ వధ



వరంగల్ ఉర్సుగుట్ట రంగలీలా మైదానంలో దసరా వేడుకలు కోలాహలంగా జరుగుతాయి. లక్షకుపైగా జనం హాజరై వేడుకల్ని తిలకిస్తారు. 65 అడుగుల రావణాసురుడి బొమ్మ తయారుచేస్తారు. అనంతరం బాణసంచాతో పేల్చేస్తారు. దసరా నాడు స్థానిక ఆర్య సమాజ్ నుంచి ఎడ్లబండిపై సీతారాముల వేషధారణలో కళాకారులను తీసుకొస్తారు. ముందు రంగస్థల కళాకారులు చిరుతల భజన చేస్తూ ఊరేగింపుగా తరలివస్తారు. వీరికి ఉత్సవ కమిటీ స్వాగతం పలుకుతుంది. అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాక చివరకు రావణవధ ఉంటుంది. ఇదెంతో కనువిందు కలిగించే ఘట్టం. కర్ణాటకలోని మైసూరు తర్వాత అంత కోలాహలంగా వేడుకలు జరిగేది ఇక్కడే అని స్థానికులు చెబుతారు.

వందేళ్ల నాటి జమ్మిచెట్టు



పాండవులు అరణ్యవాసం సమయంలో జమ్మిచెట్టుపై ఆయుధాలు పెట్టారని, ఆ తర్వాత చెట్టుమీద నుంచి తీసి యుద్ధానికి వెళ్తే. విజయం కలిగిందని పురాణ ప్రతీతి.. అందుకే ప్రతి ఊళ్లో దసరా రోజు గ్రామస్థులంతా జమ్మి చెట్టుకు పూజ చేయడం ఆనవాయితీ.. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలో సుమారు వందేళ్ల జమ్మి వృక్షం ఉంది. పండగ రోజు సాయంత్రం ఊరివారంతా డప్పుచప్పుళ్లతో పెద్ద గంపలో సొరకాయ, సజ్జ, జొన్న మొక్కలను పట్టుకుని దసరా బండ వద్దకు చేరుకుంటారు. అక్కడ కొత్తగా నిర్మించిన పాకలో సొరకాయకు పూజ చేస్తారు. అనంతరం జంతుబలికి బదులు సొరకాయను కోస్తారు. చారిత్రక జమ్మి చెట్టు వద్దకు వెళ్లి కంకణాలు కట్టుకొని పూజలు చేస్తారు.

అయిదో రోజు అద్భుతంగా



బతుకమ్మ పండగ అంటే సాధారణంగా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ, చివరి రోజు సద్దుల బతుకమ్మను ఊరూవాడా సందడిగా చేస్తారు. మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా అనేక గ్రామాల్లో అయిదో రోజు కూడా బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహిస్తారు. భారీ పరిమాణంలో బతుకమ్మలను పూలతో పేర్చి మహిళలు బతుకమ్మలు ఆడి అనంతరం చెరువులో నిమజ్జనం చేస్తారు.

ఏజెన్సీలో అందని వైద్యసేవలు!


కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

కొత్తగూడ, న్యూస్‌టుడే: జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో(పీహెచ్‌సీ) వైద్యసిబ్బంది కొరత నెలకొంది. దీంతో మారుమూల గ్రామాల్లో వైద్య సేవలు అందని పరిస్థితి ఏర్పడింది. కాలానుగుణ వ్యాధులతో ఏజెన్సీ ప్రజలు సతమతమవుతున్న నేపథ్యంలో సిబ్బంది కొరత కారణంగా వైద్యసేవలు అంతంతమాత్రంగానే అందుతున్నాయి. జిల్లాలోని కొత్తగూడ, గంగారం, బయ్యారం, గూడూరు ఏజెన్సీ మండలాల్లో ఏడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు నామమాత్రంగా కొనసాగుతున్నాయి.

సర్వేల్లో ఇబ్బందులు

పీహెచ్‌సీ పరిధిలో వ్యాధుల వ్యాప్తిపై, వివిధ అంశాలపై సర్వేల సమయంలో సిబ్బంది కొరత ఎక్కువగా ఉంటోంది. గ్రామాల్లో ఎప్పటికప్పుడు వ్యాధుల తీవ్రతపై సమాచారాన్ని అందించేందుకు ఆశా కార్యకర్తల కొరత కూడా ఉండడంతో ఇబ్బందులు తప్పడం లేదు. మారుమూల గ్రామాల్లోని గిరిజనులు పూర్తిస్థాయిలో స్థానిక పీహెచ్‌సీలపైనే వైద్యసేవలు ఆధారపడుతుంటారు. ఈ సీజన్‌లో గ్రామాల్లో జ్వరాలు విజృంభించడంతో మంచాన పడిన గ్రామాలు చాలా ఉన్నాయి. జనాభా ఎక్కువ ఉన్నటువంటి ప్రాంతాల్లోని పీహెచ్‌సీల్లో వైద్యులు కూడా లేని పరిస్థితి నెలకొంది. దీంతో వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది.

ఖాళీల పరిస్థితి ఇలా..

- **కొత్తగూడ పీహెచ్‌సీలో...** వైద్యాధికారి 1, ఏఎన్ఎం 6, ల్యాబ్‌టెక్నీషియన్ 1, సూపర్‌వైజర్ 1, సూపర్‌వైజర్ 1, సీనియర్ అసిస్టెంట్ 1, కార్యాలయ సిబ్బంది1, స్టాఫ్ నర్సు 1, ఆర్‌బీఎస్‌కే వైద్యుడు 1
- **బయ్యారం...** సూపర్‌వైజర్ 1, స్టాఫ్‌నర్సు 3, ఫార్మసిస్టు 1, ఎల్‌టీ 1, ఏఎన్ఎం 6,
- **గంధంపల్లి ...** ఫార్మసిస్టు 1, ఎల్‌టీ 1, ఏపీఎంవో 1, ఎంపీహెచ్‌ఏ 9,
- **అయోధ్యపురరం ..** ఏఎన్ఎం 11, ఎంపీహెచ్‌ఏ 5, సూపర్‌వైజర్ 1, సీహెచ్‌వో 1, ఆఫీస్ సిబ్బంది 1, స్టాఫ్ నర్సు 1
- **తీగలవేణి...** ల్యాబ్‌టెక్నిషియన్ 1, ఏఎన్ఎం 11
- **కోమట్లగూడెం ...** మెడికల్ ఆఫీసర్1, ఎంపీహెచ్ఎస్ 1, స్టాఫ్‌నర్సు3, ఎంపీహెచ్‌ఏ 2, ఆశకార్యకర్తలు 4
- **గంగారం...** స్టాఫ్‌నర్సు 1, ఏఎన్ఎం 2 ఖాళీలు ఉన్నాయి.

ప్రభుత్వానికి నివేదిక పంపాం: డాక్టర్ మురళీధర్, జిల్లా వైద్యాధికారి

పీహెచ్‌సీల్లోని ఖాళీలపై ప్రభుత్వానికి నివేదిక పంపించాం. త్వరలోనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటాం. ఖాళీలున్నచోట తాత్కాలిక సర్దుబాట్లతో వైద్యసేవలు అందించేందుకు చర్యలు చేపట్టాం. పీహెచ్‌సీలో ఖాళీలను భర్తీచేసి మెరుగైన వైద్యసేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

ఆశలు పెంచిన సాగు

న్యూస్‌టుడే, మానుకోట


. మానుకోట- నర్సంపేట రహదారిలో వరి పొలం

వానాకాలం సాగులో ప్రతికూలతలు ఎదురైనా జిల్లాలోని అన్నదాతలు మాత్రం ప్రధాన ఆహార పంట వరిసాగు వైపే ఎక్కువగా మొగ్గుచూపారు. వరిలో డిమాండు ఉన్న సన్న రకాల సాగుకే సై అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించడంతో రైతుల్లో మరింత ఉత్సాహాన్ని కలిగించింది. ఈ వానాకాలం సీజన్‌లో మొత్తం పంటల్లో వరిసాగు 2,10,983 ఎకరాల్లో సాగవుతుందని అంచనా కాగా, ఇందులో 2,04,235 ఎకరాల్లో సన్న రకాలు.. కేవలం 6,748 ఎకరాల్లో దొడ్డు రకం వరి సాగవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ప్రస్తుతం జిల్లాలో పంట నమోదు ప్రక్రియ కొనసాగుతోంది.. తాజా గణాంకాల ప్రకారం జిల్లాలో అన్ని పంటల నమోదు విస్తీర్ణం 2,83,810 ఎకరాలు ఉండగా, ఇందులో వరి విస్తీర్ణం 1,50,808 ఎకరాలు నమోదైంది. సన్నరకాల సాగే ఎక్కువగా ఉందని వ్యవసాయ శాఖ అధికారి ఒకరు తెలిపారు. పంట నమోదు ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉన్నందున పంట విస్తీర్ణ లెక్కలు పెరిగే అవకాశం ఉంది.

వర్షపాతం అధికమే

జిల్లాలో జూన్ 1 నుంచి సెప్టెంబరు 30 వరకు సాధారణ సగటు వర్షపాతం 819.2 మి.మీకి గాను 1207.4 మి.మీ నమోదైంది. గత సంవత్సరం ఇదే కాలంలో 792.4 మి.మీ మాత్రమే.

తొలుత వర్షాలు అంతంతే..

వానాకాలం ప్రారంభమైన జూన్, జులై నెలల్లో జిల్లాలో వర్షపాతం అంతంత మాత్రంగానే ఉంది. వివిధ జలాశయాల్లో నీరు చేరలేదు. చాలా చోట్ల వరి నాట్లు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. ఆగస్టు చివరలో, సెప్టెంబరు ప్రారంభంలో భారీ వర్షాలు కురిశాయి. దీంతో కొన్ని ప్రాంతాల్లో వరి పొలాల్లో వరద చేరి నష్టమే కలిగింది. ఇసుక మేటలే మిగిలాయి. భారీ వర్షాల వల్ల పలు చెరువులు, కుంటలకు గండ్లు పడడంతో నీరు నిల్వలేకుండా పోయింది. దీంతో రైతుల్లో నిరాశ నెలకొంది. ఇక జిల్లాలో పత్తి పూత.. కాత దశలో ఉంది. మొక్కజొన్న కోత దశలో ఉంది. మిరప నాట్లు పడుతున్న దశలో భారీ వర్షాలు నష్టం కలిగించాయి. పలు చేలల్లో వరద వల్ల మిరప మొక్కలు చనిపోవడంతో వాటి స్థానంలో కొత్తగా మళ్లీ మొక్కలు నాటాల్సిన పరిస్థితి ఉంది. పత్తి విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. పప్పు, చిరుధాన్యాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండగలదని ఎంత అవగాహన కలిగించినా జిల్లాలో ఈ వానాకాలం సాగు వాటి విస్తీర్ణం ఆశాజనకంగా లేదు.


కోతలు జరుగుతున్న మొక్కజొన్న చేను

జిల్లాలో ఇప్పటి వరకు పంటల విస్తీర్ణం(ఎకరాల్లో)

పంట	విస్తీర్ణం
వరి	1,50,808
పత్తి	73,736
కందులు	657
మొక్కజొన్న	52,520
పచ్చజొన్న	02
మినుములు	10
ఆముదాలు	15
పెసలు	4,420
వేరుశనగ	32
శనగలు	06
కొర్రలు	0.15
నువ్వులు	70
చెరకు	27

శ్రీరాంసాగర్ ఆశాజనకం..

జిల్లాలో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పుడు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిని కాకతీయ కాలువల ద్వారా విడుదల చేసి ఆదుకునేవారు. ఈసారి వర్షాలతో ఈ ప్రాజెక్టు పూర్తిగా నిండింది. తాజాగా ఎస్సారెస్పీ జలాలను విడుదల చేయడంతో జిల్లాలో వివిధ ప్రాంతాలకు నీళ్లు చేరాయి. దీంతో భవిష్యత్తులోనూ జిల్లాలో సాగు నీటి అవసరాలను ఈ ప్రాజెక్టు తీర్చగలదనే ఆశాభావంతో రైతులు ఉన్నారు.

మద్దతుకు మించి మక్కల ధర

ఈ సంవత్సరం మక్కలకు ఉమ్మడి జిల్లాల్లో బాగా డిమాండ్ ఉంది. ఈ వానాకాలం సీజన్‌లో మొక్కజొన్న క్వింటాల్‌కు కనీస మద్దతు ధరను రూ. 2,225గా కేంద్రం నిర్ణయించగా రూ.మూడు వేలకు వరకూ ధర పలుకుతోంది. గత సంవత్సరం జిల్లాలో వానాకాలం సీజన్‌లో మొక్కజొన్న విస్తీర్ణం 50 వేల ఎకరాల లోపే ఉండగా ఈ సంవత్సరం 52 వేల ఎకరాలల్లో సాగుచేశారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి

ఈనాడు కథనానికి స్పందన



మహబూబాబాద్, న్యూస్‌టుడే: మహబూబాబాద్ పురపాలక సంఘం 26వ వార్డు పరిధిలో సిగ్నల్ కాలనీలో రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేశారు. పురపాలక సంఘం నుంచి కేటాయించిన సాధారణ నిధులు రూ.5 లక్షలతో ప్రతిపాదించిన ఈ పనులకు టెండర్లు ఆహ్వానించారు. టెండర్లు తెరిచే మూడు రోజుల ముందు లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎన్నికల నియమావళి అమలులో ఉండడంతో టెండర్ల ప్రక్రియను నిలిపివేశారు. ఎన్నికల కోడ్ ముగిసినా జూన్ నెలలో పనులు ప్రారంభించకపోవడంతో 'ముగిసిన ఎన్నికలు.. ప్రారంభించాలి పనులు' శీర్షికన జూన్ 11న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి నిలిచిపోయిన టెండర్ల ప్రక్రియను కొనసాగించారు. నిర్మాణ పని దక్కించుకున్న గుత్తేదారుతో ఒప్పందాలు చేసుకొని రోడ్డు నిర్మాణ పనిని పూర్తి చేశారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

6న సదరం ధ్రువీకరణ పత్రాల స్లాట్ నమోదు

మహబూబాబాద్, న్యూస్‌టుడే: అక్టోబరు నెలలో సదరం ధ్రువీకరణ పత్రాల జారీ కోసం ఈ నెల 6న మధ్యాహ్నం 12 గంటల నుంచి స్లాట్ నమోదు చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి మదన్‌మోహన్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. తమ వైకల్య నిర్ధారణకు సంబంధించి కొత్తగా దరఖాస్తు చేసుకునేవారితో పాటు గతంలో జారీ చేసిన ధ్రువీకరణ పత్రం కాలపరిమితి ముగిసిన వారు కూడా సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకొని మీసేవ కేంద్రాల్లో ఈ నెల 6న స్లాట్ బుక్ చేసుకోవాలని తెలిపారు. 300 మంది కొత్తవారికి పత్రాలను జారీ చేస్తామన్నారు. అలాగే 300 మంది పాతవారు పునరుద్ధరణకు స్లాట్ నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఈ నెల 16న, 30న వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

ముగిసిన డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన


ధ్రువపత్రాల పరిశీలనలో డీఈవో వి.రాజేశ్వర్, ఇతర అధికారులు

నెహ్రూసెంటర్, న్యూస్‌టుడే: మహబూబాబాద్ ఫాతిమా హైస్కూల్‌లో నిర్వహిస్తున్న డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన శనివారం ముగిసింది. డీఎస్సీ-2024 ఉపాధ్యాయుల నియామకాలకు సంబంధించి 1:3 నిష్పత్తిలో సెకండరీ గ్రేడ్, స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 3 నుంచి ప్రారంభమైంది. సెకండరీ గ్రేడ్ 381 మంది, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు 992 మంది అభ్యర్థులకు గాను మొత్తం 896 మంది ధ్రువపత్రాలను పరిశీలించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వి. రాజేశ్వర్ తెలిపారు. మిగిలిన అభ్యర్థులు హాజరు కాలేదన్నారు. కార్యక్రమంలో ఏసీజీఈ శ్రీరాములు, డీఎస్‌ఓ అప్పారావు, కార్యాలయ సూపరింటెండెంట్ ఉమామహేశ్వర్, కో-ఆర్డినేటర్లు సంతోష్, చంద్రశేఖర్ ఆజాద్, సుకూర్ సీనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంట్రెన్స్ లేకున్నా B.Ed.!
Spot Admissions!
ప్రభుత్వ ఫీజు - ఎంట్రెన్స్ ఎంత ర్యాంకైనా
3 వాయిదాల్లో ఫీజు : కొద్ది సీట్లు మాత్రమే!
JN B.Ed. కాలేజి
వేములవాడ
✆: 92469 32088

లీజుకు కావలెను
వరంగల్, హన్మకొండ, కాజీపేట మరియు పరకాల పట్టణ పరిధిలో ప్రముఖ కార్పోరేట్ స్కూల్ కొరకు ఆటస్థలం కల్గిన 30,000చ॥అ॥లు, ఆ పైన వైశాల్యం గల బిల్డింగ్ కలిగియున్నవారు లేదా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కట్టించి ఇవ్వగలిగిన వారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93811 21214

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RASMECCC (21018), ... వరంగల్-506002. Ph: 0870-2424709, 2424707.
స్వాధీనత ప్రకటన
Housing Loan A/c No: 62322117219, Housing Loan Suraksha A/c No.62322117627
[illegible]
తేది : 01-10-2024 ప్రదేశం : వరంగల్
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



నివాళులర్పిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్


అంతిమయాత్రలో బలరాంనాయక్, సురేందర్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి


పాడె మోస్తున్న ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి

నూకలకు కన్నీటి వీడ్కోలు

మరిపెడ, న్యూస్‌టుడే: దాదాపు నాలుగు దశాబ్దాల పాటు డోర్నకల్ నియోజకవర్గంలో ప్రజానేతగా వెలుగొందుతూ అనారోగ్యంతో మృతిచెందిన కాంగ్రెస్ నాయకుడు నూకల నరేశ్‌రెడ్డి భౌతికకాయానికి శనివారం వందలాది మంది నాయకులు, కార్యకర్తల కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు జరిగాయి. మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం సమీపంలోని ఆయన 'ఏరువాక' వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఇతర జిల్లాల నుంచి పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తరలివచ్చి నివాళులర్పించారు. ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్సీలు సత్యవతిరాథోడ్, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, మురళీనాయక్, జగదీశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీ సురేందర్‌రెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, బండి పుల్లయ్య, ధర్మారావు, శంకర్‌నాయక్, సుదర్శన్‌రెడ్డి, ఆరూరి రమేశ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, గాదరి కిశోర్, మాజీ ఎంపీ కవిత, మానుకోట పురపాలక సంఘ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నవీన్‌రావు, మాజీ మేయర్ స్వర్ణ, ఓడీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, తెదేపా నేత రాంచందర్‌రావు, సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, ఖమ్మం డీసీసీబీ అధ్యక్షుడు విజయబాబు, సీపీఐ, తెరాస నేతలు, జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఏఎస్పీ చెన్నయ్య, డీఎస్పీ తిరుపతి రావు పాల్గొన్నారు.

(c) eenadu


ఈ విద్యాలయం.. సైనికుల కర్మాగారం!

ఖానాపురం(నర్సంపేట), న్యూస్‌టుడే: వరంగల్ జిల్లా ఖానాపురం మండలం అశోక్‌నగర్‌లోని సైనిక్ స్కూల్‌లోని ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ప్రిపరేటరీ అకాడమీ దేశరక్షణకు మెరికల్లాంటి సైనికులను అందిస్తోంది. ఇక్కడ చదివిన పలువురు విద్యార్థులు సరిహద్దుల్లో సైనికులుగా పనిచేస్తూ దేశ రక్షణలో పాలు పంచుకుంటున్నారు. ఈ విద్యాలయంలో చేరిన నిరుపేద గిరిజన విద్యార్థులకు ఇక్కడ, పదవతో పాటు వ్యాయామం, దేహదారుఢ్యం తదితర అంశాల్లో పటిష్ఠ తర్ఫీదు ఇస్తున్నారు. పలు అంశాలను ఆకళింపు చేసుకుంటున్న విద్యార్థులు.. ప్రభుత్వం నిర్వహించే శారీరక, రాత పరీక్షలను సులువుగా అధిగమించి భారత సైన్యం, అగ్నివీర్, బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, నేవీ, పోలీసు తదితర విభాగాల్లో ఎంపికై సేవలందిస్తున్నారు. 1984లో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పాలనలో ఏర్పాటు చేసిన గిరిజన ఆశ్రమ పాఠశాల అంచెలంచెలుగా ఉన్నతీకరణ చెంది సైనిక్‌స్కూల్‌గా మారింది. 2022, 2023 విద్యా సంవత్సరాల్లో త్రివిధ రక్షణ దళాలు, భద్రత, తదితర విభాగాల్లో 22 మంది సేవలందిస్తున్నారు. అగ్నివీర్‌కు నలుగురు, జీడీఎస్ పోస్టల్‌కు ముగ్గురు, పైలెట్ ఏవోసీకి ఒకరు, సీఆర్పీఎఫ్‌కు ఒకరు, బీఎస్ఎఫ్‌కు ఒకరు, భారత సైన్యానికి ఐదుగురు, నావికా దళానికి ఇద్దరు, టీఎస్ పోలీస్ కానిస్టేబుళ్లుగా ఐదుగురు ఎంపికయ్యారు.



సైనిక్ పాఠశాలలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

డిగ్రీ ద్వితీయ ఏడాదిలోనే ఎంపికయ్యా..



సైనిక్‌స్కూల్‌లో ఇంటర్‌లో చేరాను. డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతుండగా ఆర్మీకి ఎంపికయ్యాను. ఇక్కడి అధ్యాపకులు ఇచ్చిన తర్ఫీదు వల్లే ఇది సాధ్యమైంది. ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్‌లో పని చేస్తున్నా. దేశ రక్షణకోసం పని చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలకు చేరవచ్చు. **-రాము**

అధ్యాపకుల శిక్షణ తోడ్పడింది



ఇంటర్‌లో పాఠశాలలో చేరాను. భారత సైన్యానికి ఎంపికయ్యాను. అధ్యాపకులు, ఇన్‌స్ట్రక్టర్లు అందించిన శిక్షణ తోడ్పడింది. ఉన్నత సమయంలో ఉద్యోగం రావడం సంతోషంగా ఉంది. **-జవిందర్**

గురుకులంలో చదవడం అదృష్టం



డిప్లొమోలో ఫైర్‌మెన్ ఏవోసీకి ఎంపికయ్యాను. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా ఉద్యోగం వచ్చింది. గురుకులంలో చదవడం నా అదృష్టం. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏదైనా సాధించొచ్చు. తల్లిదండ్రుల రుణం తీర్చుకుంటా. **-సింహాద్రి**

ఉన్నతాధికారిగా దేశానికి సేవలందిస్తా



డిగ్రీ చదువుతుండగానే ఉద్యోగం వచ్చింది. నేవీలో శిక్షణ పూర్తయింది. పాఠశాల ఉపాధ్యాయుల సూచనలు పాటించి పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించా. ఉన్నతాధికారిగా దేశానికి సేవలందిస్తా. **-భరత్**

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ - సురేందర్, ప్రిన్సిపల్, సైనిక్‌స్కూల్, అశోక్‌నగర్

క్రమశిక్షణతో చదివితే ఉద్యోగాలు సాధించడం సులువని సైనిక్‌స్కూల్ విద్యార్థులు నిరూపించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, అందరి కృషితోనే ఇది సాధ్యమైంది.

ఉపాధి కోసం వెళ్లి.. తూటాకు బలై!

● ఉగాండాలో జనగామ సివిల్ ఇంజినీర్ హత్య



తిరుమలేష్ (పాత చిత్రం)



స్వగృహంలో రోదిస్తున్న తల్లి కిష్టమ్మ, బంధువులు

జనగామ టౌన్, న్యూస్‌టుడే: ఉన్నత విద్య అభ్యసించారు.. ఉపాధి మార్గం వెతుక్కుంటూ విదేశానికి వెళ్లారు.. జీవితం అంతా సాఫీగా సాగుతుందనుకున్న సమయంలో ఊహించని తూటా రూపంలో మృత్యువు దూసుకొచ్చింది. ఈ ఘటన జనగామ పట్టణంలో విషాదం నింపింది. జనగామ పట్టణం తొమ్మిదో వార్డు గిర్నిగడ్డకు చెందిన ఇటికాల తిరుమలేశ్(42) సివిల్ ఇంజినీర్ పూర్తి చేశారు. కొంతకాలం కరీంనగర్‌లో ఉద్యోగం చేసిన అనంతరం ఉగాండా దేశంలోని రాయల్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో అవకాశం రావడంతో పదేళ్ల క్రితం అక్కడికి వెళ్లారు. ప్రాజెక్టు మేనేజర్ హోదాలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో ఉగాండాలోని నమ్మూళ ప్రాంతంలోని కంపెనీలో శుక్రవారం తిరుమలేష్ విధుల్లో ఉండగా శుక్రవారం ఉదయం 9.30 గంటల సమయంలో(భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12.30 గంటలకు) ఆ కంపెనీకి చెందిన సెక్యూరిటీ గార్డు తాగిన మైకంలో ఒక్కసారిగా తుపాకీతో గాల్లోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. భారీ శబ్దం విని బయటకు వచ్చిన తిరుమలేష్‌పైనా విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఆ తర్వాత సెక్యూరిటీ గార్డు కూడా తనను తాను కాల్చుకుని చనిపోయాడు. ఈ ఘటనతో భయపడి కంపెనీలోని ఇతర ఉద్యోగులు బయటకు రాలేదు. తిరుమలేష్ మృతిచెందిన విషయాన్ని కంపెనీ ప్రతినిధులు జనగామలో ఉంటున్న తల్లి కిష్టమ్మ, సోదరుడు చిన్నాకు సమాచారం అందించడంతో కుటుంబ సభ్యులంతా ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయారు. తిరుమలేష్‌కు భార్య సునీత, కుమార్తె అఖిల, కుమారుడు వరుణ్ ఉన్నారు. కుమార్తె అఖిల నిజామాబాద్‌లోని అమ్మమ్మ ఇంటి వద్ద 8వ తరగతి చదువుతోంది. కుమారుడు వరుణ్ ఉగాండాలోనే తల్లిదండ్రులతో ఉంటూ పదోతరగతి చదువుతున్నాడు. తిరుమలేష్ తండ్రి కిష్టయ్య కరోనాతో నాలుగేళ్ల క్రితం మృతి చెందారు. మృతుడి తల్లి కిష్టమ్మతో పాటు మరో సోదరుడు చిన్నా, సోదరి హేమలత జనగామలోనే ఉంటున్నారు. తిరుమలేష్ మృతి వార్త తెలియగానే ఆయన ఇంటికి బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి కన్నీళ్లు పెట్టుకున్నారు.

అంతా సివిల్ ఇంజినీర్లే

మృతిచెందిన తిరుమలేష్ సివిల్ ఇంజినీర్ కాగా, ఆతని సోదరుడు చిన్నా కూడా సివిల్ ఇంజినీర్‌గా సిద్దిపేటలో పనిచేస్తున్నారు. తండ్రి కిష్టయ్య సివిల్ ఇంజినీరింగ్ విభాగంలోనే పనిచేసేవారు. పిల్లలను ఉన్నత చదువులు చదివించి మంచి స్థానాలకు చేర్చిన తండ్రి కిష్టయ్య కరోనాతో దూరంగా కాగా, ఇప్పుడు ఇంటి పెద్ద కొడుకు తిరుమలేష్ కూడా చనిపోవడంతో తల్లి కిష్టమ్మతో పాటు కుటుంబమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. తిరుమలేష్ మృతదేహం మంగళవారం వరకు జనగామకు తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తున్నట్లు సోదరుడు చిన్నా తెలిపారు. ఉగాండాలోని ఎంబసీ అధికారులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ద్వారా సమాచారం చేరవేసి మృతదేహం రప్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చొరవ తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

అవివాహితులకు సువర్ణావకాశం

● నేడు ఎస్టీ (బంజార/లంబాడ) కులాల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి డాట్ నెట్ ఉచిత నమోదు కార్యక్రమం



బాలసముద్రం, న్యూస్‌టుడే: తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' వేదికగా సువర్ణ అవకాశం కల్పిస్తోంది. ఎస్టీ (బంజారా/లంబాడ) కులాలకు చెందిన అవివాహిత వధూవరుల కోసం ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. బాలసముద్రంలోని 'ఈనాడు' కార్యాలయంలో ఆదివారం (అక్టోబర్ 6వ తేదీ) ఈ కార్యక్రమం చేపట్టింది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులు లేదా సంబంధిత కుటుంబీకులు ఉదయం 9 నుంచి సాయంత్రం 5:30 గంటలలోపు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచితంగా వివరాలను నమోదు చేసుకోవచ్చు. ఫోన్ ద్వారా నమోదు చేసుకునే వారు తమ బయోడేటా, ఫొటోలను 83744 45190, 80080 02165 నెంబర్లకు వాట్సాప్ ద్వారా పంపవచ్చు. మరిన్ని వివరాలకు ఇవే ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు.

అండర్-19 క్రికెట్ పోటీల విజేత కరీంనగర్

వరంగల్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: ఉత్కంఠ భరితంగా సాగిన పోటీలో మహబూబ్‌నగర్ జట్టుపై కరీంనగర్ 2 వికెట్లతో తేడాతో విజయం సాధించింది. హైదరాబాద్ క్రికెట్ సంఘం(హెచ్‌సీఏ) సహకారంతో వరంగల్ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఓరుగల్లు జిల్లా కేంద్రంగా నిర్వహించిన అండర్-19 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ముగిశాయి. శనివారం వరంగల్ నగర శివారులో ఉన్న మొగిలిచర్ల మైదానంలో మహబూబ్‌నగర్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల జట్ల మధ్య తుదిపోరు జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మహబూబ్‌నగర్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 240 పరుగులు చేసింది. జట్టులో షాదాబ్ 89, అబ్దుల్ 48 పరుగులతో రాణించారు. కరీంనగర్ బౌలర్లు విఘ్నేష్, అర్షద్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. ఛేదనలో కరీంనగర్ జట్టు 49.5 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 241 పరుగులు చేసి విజేతగా నిలిచింది. విఘ్నేష్ 53 పరుగులు, కమ్రాన్ 50 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చారు. అనంతరం జరిగిన ముగింపు వేడుకలో అతిథులు విజేత, రన్నరప్ జట్లకు ట్రోఫీలు అందించారు. ఈ సందర్భంగా వరంగల్ క్రికెట్ సంఘం కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. అండర్-19 టోర్నీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రికెటర్లను హెచ్‌సీఏ జట్టుకు ఎంపిక చేయాలని కోరారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధులు పెద్ది ప్రవీణ్‌గౌడ్, బస్వరాజు శ్రీమాన్, ఉదయభానురావు, వెంకటేశ్వర్లు, రఘురాం, ఉపేందర్, రాము, కుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.



కరీంనగర్ జట్టుకు ట్రోఫీ అందిస్తున్న అతిథులు

'అలుగు' అక్రమ రవాణా కేసులో స్మగ్లర్ల అరెస్టు

భూపాలపల్లి, న్యూస్‌టుడే: భూపాలపల్లి అటవీ రేంజి పరిధిలోని మేడిపెల్లి టోల్‌గేట్ ప్రాంతంలో అలుగు (పొంగలిన్) రవాణాకు పాల్పడిన కేసులో శనివారం ఐదుగురు స్మగ్లర్లను అరెస్టు చేసి, కోర్టులో హాజరుపర్చినట్లు భూపాలపల్లి అటవీ అధికారులు తెలిపారు. ఇదే కేసులో చెన్నైకి చెందిన వైల్డ్ లైఫ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో, ఇంటెలిజెన్స్ అధికారులు చాకచక్యంగా కొనుగోలుదారుల రూపంలో తాటి రాజ్‌కుమార్, ఎండీ. నజీర్, ఎండీ.అమ్జద్‌ఖాన్‌లను అదుపులోకి తీసుకుని హనుమకొండకు తరలించిన విషయం తెలిసిందే. వీరిని విచారించగా మరో ఐదుగురి ప్రమేయం ఉందని నిందితులు చెప్పినట్లు స్థానిక రేంజి అధికారి నరేష్ అరెస్టు వివరాలను వెల్లడించారు. గట్టు సమ్మయ్య, తాళ్లపల్లి శంకర్, ఊరుగొండ దేవన్న, పెద్ది లక్ష్మయ్య, నరివెద్ది వెంకటనారాయణ కోసం గాలించగా గట్టు సమ్మయ్య, నరివెద్ది వెంకటనారాయణను అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన వారు పరారీలో ఉన్నారని, మొత్తం 8 మందిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో కాటారం మండలం కొత్తపల్లి, ములుగుపల్లి, ఇబ్రహీంపల్లికి చెందిన తాటి రాజ్‌కుమార్, గట్టు సమ్మయ్య, ఎండీ.అమ్జద్‌ఖాన్, మహాముత్తారం మండలం యామన్‌పల్లికి చెందిన ఎండీ. నజీర్, భూపాలపల్లికి చెందిన నరివెద్ది వెంకటనారాయణ ఉన్నారు. వీరి నుంచి రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు రేంజి అధికారి నరేష్ తెలిపారు. కాటారం అటవీ రేంజి అధికారి హసీప్ అలీ, సెక్షన్ అధికారి సంతోష్, బీట్ ఆఫీసర్లు ప్రశాంత్, భాస్కర్ పాల్గొన్నారు.



అరెస్టు చూపుతున్న భూపాలపల్లి అటవీ అధికారులు

చికెన్ ధరలు

(కిలో వెల రూపాయలలో)

వెన్‌కాబ్	
ఫాం:	114
రిటైల్:	136
డ్రెస్డ్:	197
స్కిన్‌లెస్:	224

కుస్తీ పోటీల్లో ఓరుగల్లుకు కాంస్యం

వరంగల్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య(ఎస్‌జీఎఫ్ఐ) కుస్తీ(రెజ్లింగ్) పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు తృతీయస్థానంలో నిలిచింది. నారాయణపేట జిల్లా ధన్వాడలో శనివారం జరిగిన కుస్తీ పోటీల్లో అండర్-19 బాలికల జట్టు పతకాలతో రాణించింది. బి.అంజలి 55 కిలోల విభాగంలో స్వర్ణం కైవసం చేసుకుంది. 69 కిలోల విభాగంలో సౌమ్య, 76 కిలోల విభాగంలో ఎన్.అంజలి రజత పతకాలు, 59 కిలోల విభాగంలో కావేరి, 72 కిలోల మైత్రేయి కాంస్య పతకాలు సాధించారు. స్వర్ణం నెగ్గిన బి.అంజలి దిల్లీలో జరిగే ఎస్‌జీఎఫ్ఐ(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) జాతీయస్థాయి కుస్తీ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైనట్లు హనుమకొండ జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి, హనుమకొండ కళాశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి అశోక్‌కుమార్ తెలిపారు. పతకాలు సాధించిన రెజ్లర్లను హనుమకొండ జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గోపాల్, తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ సంఘం కార్యదర్శి కరీం అభినందించారు.



తృతీయ స్థానంలో నిలిచిన జట్టుతో అతిథులు

EENADU Classifieds

BUSINESS SERVICES

FOR SALE

For Sale Excellent Condition overhead 15T Crane, Injection Moulds for Jumbo, F&V Milk Etc. for more details Contact @ 9904944615 or mail to tarkesh1patel@yahoo.co.in

Owner Shifting Abroad well Running Premium Restaurant and Banquet Hall for Sale Near Naimnagar, Hanamkonda with Complete Interior. Cell: 8330938112.

CONSULTANCY SERVICES

We provide consultancy services for contractors working on road projects at pan India level. interested parties may contact us at vaishno.corporatecommunications@gmail.com

BUILDING CONSTRUCTION

WATER PROOFING

Hi-Tech Water Proofing, All Leakage Works, Tanks, Bathrooms, Slabs, Side Walls, Crock Filling, Pressure Grt. 10Y Gty. ✆ 7095112131.

HEALTH & CARE

HOMEOPATHY

అంజనా హోమియో క్లినిక్ డా॥ పాపిశెట్టి శ్రీధర్. హోమియో ఫిజిషియన్ న్యూబస్టాండ్, బాలసముద్రం రోడ్, ఫైర్ స్టేషన్ ఎదురుగా హన్మకొండ. సంప్రదించండి: 9959638214.

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్స్ సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

PEOPLE CARE

OLD AGE HOME

ఒమేగా హోంకేర్ వంట / ఇంటిపని, వృద్ధులను, పేషెంట్లని, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును. హైదరాబాద్. ✆ 89776 39664, 89776 39665.

రామకృష్ణ గ్రూప్ (TG No-1) Hyd వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 9160691122, 9515104450.

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 93999 55545.

క్లియర్ టైటిల్ ఉండి (1st డాక్యుమెంట్) కిరికిరి ఉన్న ప్లాట్లు ఇల్లు & వ్యవసాయ భూములు అమ్మబడును, కొనబడును. రాజరాజేశ్వరి కన్సల్టెన్సీ. Cont: KUC X రోడ్, HNK. 9959168453.

వరంగల్ నుండి హనుమకొండ మెయిన్ రోడ్‌లో సెంట్రల్ జైల్ ఎదురుగా 1000 గజాల G+4 6 లక్షల కిరాయి వస్తున్న కమర్షియల్ Complex అమ్మబడును. హనుమకొండ LIC ఆఫీసు దగ్గర కమర్షియల్ ల్యాండ్ 1300 గజాలు అమ్మబడును. Call: 8074589441.

FLAT FOR SALE

HMDA Medipally Dmart B/S, Flats 1150 to 1550, 1700 Sft, Ready to occupy & 180 Sqy, G+3+ Pent, 80 & 60 Sq.Y. Houses Sale. 9985191111.

2 BHK & 3 BHK Flats for Sale. SRI Avenue, Behind J.S.M. Public School, Hunter Road, Hanamkonda. ✆ 9849455000.

HOUSE FOR SALE

House for Sale G+3 near Hanamkonda KUDA Office ✆ 9030201600.

KU to REC 100 ఫీట్ రోడ్డు TNGO కాలనీ ఫేజ్ II Near వెంకటేశ్వర టెంపుల్ E/F 306 Yrds Duplex House & 3 రెంటెడ్ పోర్షన్స్ 4250 స్లాబ్ ఏరియా Cost 2.0 Cr. ✆ 9490853553.

భీమారం Centerకు 200 మీ॥ దూరంలో సంతోషిమాత గుడి దగ్గర, ఆనంద్ నగర్ కాలనీలో 256 Yds గల 2BHK Old House, West North Roads గలది అమ్మబడును. 9346783689.

లాంచింగ్ ఆఫర్: రూ. 25 లక్షలకే 102 గ|| Indp. గెస్ట్‌హౌస్ @ యాదగిరిగుట్ట, YTDA & RERA అప్రూవ్డ్ గేటెడ్, స్విమ్మింగ్ పూల్, బ్యాంక్ లోన్ సౌకర్యం. ✆ 9010884728.

కాకతీయ యూనివర్సిటీకి దగ్గర్లో, Jio Pointకి సమీపంలో నార్త్ ఈస్ట్ ఫేసింగ్‌లో గల G+1 ఇల్లు (221 S.Yards) అమ్మకానికి కలదు. సంప్ర॥ 8985947319.

Independent House at Prime Location, 300 Sq.Yds, G+1 Portions with Borewell & Tap Water, Near Water Tank Vishnupuri Colony, Kazipet Chowrastha. 8639776378, 9848717178.

వరంగల్ మట్టెవాడలోని రేకులపల్లివాడలో తూర్పు ముఖముతో గల పాత ఇల్లు 113 Sq.Yards పక్కా రిజిస్ట్రేషన్ గలది అమ్మకము కలదు. సంప్ర॥ 7416839492.

హనుమకొండలో 260 గజాలు (G+2) N/F (ప్రతి ఫ్లోర్ 1900 Sft) ఇంటీరియర్ గల ఇల్లు కార్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యంతో అమ్మబడును. ధర: 2.2 Cr. Cont: 8712376150.

హనుమకొండ కాపువాడలో రిజిస్ట్రేషన్ కలిగిన 75 గజాల జీ ప్లస్ టూ ఇల్లు అమ్మబడును. కాంటాక్ట్ నెంబర్: 8309294359.

న్యూవిల్లా హన్మకొండ హంటర్ రోడ్ శ్రీరామ హిల్స్‌లోని గేటెడ్ కమ్యూనిటీలో 150 చ॥గ॥లో నిర్మించిన 2767 Sft. @ 6,000/- per S.Ft. N/F తో విల్లా అమ్మబడును. Ready to Occupy. అదాలత్ నుండి 5 ని॥లో Drive చేరవచ్చు. Cont: 8121577958.

HNK అడ్వకేట్స్ కాలనీలో 85 లక్షలకే G+1 హౌస్ & 45 లక్షలకే గోపాల్‌పూర్‌లో G+1 కొత్త ఇల్లు SS Real Estate ✆ 9133878010, 7386526557.

కాశిబుగ్గ ఏనుమాముల మార్కెట్ టు నర్సంపేట్ రోడ్డు 100 Ft. రోడ్ దగ్గర ఉన్న శుభం గార్డెన్ ప్రక్కన తూర్పు & ఉత్తరం రోడ్డు 196 గజాలలో 57X31 ప్లాట్లులో G+1 ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకానికి కలదు. గ్రౌండ్ పూర్తి ఫినిషిడ్ & ఫస్ట్‌ఫ్లోర్ స్లాబ్ & ఎలివేషన్ వేసి ఉన్నది స్లాబ్ ఏరియా 1550 Ft. ఉన్న ఇల్లు 1 కోటి రూపాయలకు అమ్మబడును. Cont: 9390120430.

LAND FOR SALE

అరఎకరం భూమి (2420 గ||) గేటెడ్ కమ్యూనిటీ మరియు మామిడి చెట్లుతో జడ్పర్ల తరువాత ఈస్ట్/ వెస్ట్/ సౌత్ 3 రోడ్ల ఫేసింగ్‌తో వెంటనే అమ్మకం. సంప్ర: 98663 11583.

రాంపూర్ రింగురోడ్డుకు 1 కి.మీ. దూరంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సమీపంలో 1 ఎ. 8 గు.ల వ్యవసాయ భూమి (తూర్పు) అమ్మబడును. ✆ 9392219656, 9959398555.

మడికొండ to 12 kms ఎల్కతుర్తి దామెర గ్రామంలో మేన్‌రోడ్ నుండి 300 మీ॥ లోపు రోడ్ సౌకర్యం గల 6 ఎకరాల భూమి అమ్మబడును. బావి & బోర్ కలదు. ఎకరం 50 లక్షలు. Ph: 9133859922, 9515678212.

మహబూబాబాద్ జి॥, మరిపెడ మం॥, ధర్మారం గ్రా॥లో బ్లాక్ గ్రానేట్ ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ క్వారీ గల ఎ॥ 14.20 గుంటల భూమి అమ్మబడును. ✆ 9346503399, 9246203399.

PLOT FOR SALE

Vijaypal Colony, Near Waddepalli, 550 Sq.Y, East Face, 50 F Road, LRS, Link, Best for Drs or NRIs. Contact No. 9849786688 and Business People.

Kuda Layout Plot for Sale in Peravali Lake view Hasanparthy near Yellapur Bridge Plot no. 219, East Face 267 Sq.Yards. 9030844590.

Rampur, Madikonda, Pre-Launch Offer, Gated Community Plots 6900/- Sq.Yd. Nr. SEZ, Close to Hyderabad Highway. Cont: 8309499685.

150, 150 Square Yards 2 Plots for Sale with House Permission, Beside SBI, Kareemabad. Contact: 9866962965.

Waddapalli, 710 Sq.Y N/E, 40 ft road, 100 mtrs from Women's Degree College, @ 30,000/- p. Sq.Y, Negotiable. Ph: 9346313920

కుడా లే అవుట్ ప్లాట్లు అమ్మబడును, కొనబడును. మడికొండ ఈనాడు దగ్గర 10 ప్లాట్లు అమ్మబడును. మడికొండ చౌరస్తా దగ్గర షటర్ల కోసం ప్లాట్లు అమ్మబడును. M.రమేష్ మడికొండ ✆ 9849212440.

వరంగల్ హైవేకి అతి దగ్గరలో, RRRకి చేరువలో DTCP అప్రూవ్డ్ లేఔట్. దసరా, దీపావళి ఆఫర్ గ॥కే. 4999/- .లక్కీ డ్రాలో ప్లాట్ గెలుచుకోండి. ఆలేరు. Ph:8106826332

KU Cross Roads Sai Nagar Colony, Gopalapur Road West facing 145 Sq. Yards Plot for sale. L.R.S Clear water Connection and room 38K/Sq. Yard Ph: 9348989966.

రాంపూర్ ORR నుండి పెద్ద పెండ్యాల (NH 163) వెళ్లే 60Ft. రోడ్డుకి Kuda layout Plots కేవలం Rs. 7500/- Sq. Yd. ఏజెంట్స్‌కు స్వాగతం ✆ 9553182182.

PLOT FOR SALE
ఈశాన్యం పెరిగిన Plot at Madipally Village
✓12 kms & 20 minute Drive from KUC X Road
✓6 kms from Outer Ring Road
✓3 kms from KUDA MAA City, Many Housing Ventures & Proposed 300 feet RRR
✓BT / CC Roads upto Plot
2000 Sq Yards
(5,000/- per sq.yd.)
Owner
✆ 9111 48 9999

Nature Bliss
1st TIME IN TELANGANA
ORGANIC FARMING
LAUNCHING OFFER
▸ కేవలం 2499/- గజం
▸ గుంట 3 లక్షలు మాత్రమే
▸ పారుపల్లి, యాదగిరి గుట్ట సమీపంలో
మరిన్ని వివరాలకు :
9866607469

తొర్రూరు రామకృష్ణ టాకీస్ దగ్గర గంగోత్రి వాటర్ ప్లాంట్ ప్రక్కన తూర్పు మరియు దక్షిణము రోడ్డు గల 218 గ॥ల ప్లాటు అమ్మబడును. సంప్ర: 8341368328, 9059973792.

హైదరాబాదులో బాటసింగారం, మౌంట్ ఒపేరా, శ్రీమిత్ర, సుచిరిండియా, జనచైతన్య, కోహెడ, తొర్రూర్, పోచంపల్లి, మల్కాపూర్, పీర్లగూడెంలో ప్లాట్లు కొనబడును. ఫోన్: 9848797945, 9393523941.

900 Sq.Yrds Residential Plot Behind DEO's Office, Subedari, HNK. 2) 300 Sq.Yrds Vacant Commercial Plot & 375 Sq.Yrds Commercial Plot with 2 Shutters Facing 100' KUC-REC Rd. 3) 900 Sq.Yrds Commercial Facing 100' Rd Kzpt-Ursugutta. All r Owners Properties. Cont: 9866460833.

కుడా ఎన్‌క్లేవ్‌లో సెయింట్ పీటర్స్ స్కూల్ వెనకాల ఈస్ట్ ఫేస్ గల 40X60=267 Yards, ప్లాట్ అమ్మబడును. 9440146780, 9492644344.

సూర్యాపేట హైవే- జనగామ కలెక్టర్ ఆఫీస్ దగ్గర 200 చ.గ. నార్త్ ఫేస్ కమర్షియల్ ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 9966280762.

ములుగు రోడ్డు దగ్గరలో ఆరేపల్లి NSR & ప్రతిమా హాస్పిటల్ దగ్గరలో & పరిసర ప్రాంతంలో, 30KM లోపు ప్లాట్లు, వ్యవసాయ భూములు మరియు ఇండ్లు అమ్మబడును/ కొనబడును. సంప్ర॥ 9281131001.

Plot for Sale, Opp: Teja International School, 375 Sq.Yds North Face, Parimala Colony, Waddepally. ✆ 9652189188, 8686151117, 8686999382.

Kuda Layout: హసన్‌పర్తి సెంటర్ దగ్గరలో SBI Approved 201 Yds (33X55) East Plots మరియు సూర్యకుటీర్ కడిపికొండలో 175 Yds (35X45) East Plots Two Side 40' Road. 8328229045.

భీమారం to చింతగట్టు Main Road Facing 333 గజాల ప్లాట్ అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: సెల్: 9700721870.

300 Sq.Yd North Facing Open Plot No.1, Sy. 525 with Compound wall is for Sale at Backside of Lakshmi Township, Desaipet, Warangal, LRS Applied. Cont: Owner 8333010737.

హంటర్‌రోడ్డు మెయిన్‌రోడ్డుకు, గ్రీన్‌వుడ్ స్కూల్ ఎదురుగా నార్త్, ఈస్ట్ రోడ్లు గల 252 గ॥లు With Shed తో సహా అమ్మబడును. సంప్ర॥ 9866335671.

యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంకు లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రీసార్ట్స్, స్విమ్మింగ్‌పూల్, పార్క్ అన్ని వసతులతో. Ph: 8106340199

32X50=178 West Face, Plot for Sale Opp. Hasanparthy Police Station, KDR Function Hall Back Side, Yerragattugutta. Ph: 9059571070.

పరకాల మారుతి షోరూం ఎదురుగా (పరకాల to హనుమకొండ రోడ్) గ్రేన్ మార్కెట్ ప్రక్కన 146, 180 గజాలు & 1 ఎకరం భూమి అమ్మకానికి కలదు. Cont: 9866921814.

వరంగల్ జిల్లా, జనగాం మండలం, యశ్వంత్‌పూర్ గ్రామంలో సర్వే నెంబర్ 299లో Plot No.192 కంట్రీ క్లబ్ వారి లేఅవుట్‌లో 150 చ||గ||ల స్థలము అమ్మకం. ✆ 81791 70899.

Ready to House Construction Open Plot Waddepally నిరూప్‌నగర్ area లో 222 Sq. Yds. West, 200 Sq. Yds East Face Open Plot Sale. Cont: 9030525230, 9030728266.

Hnk, రాంనగర్ Life Line Hospital ప్రక్కన కమర్షియల్ బిల్డింగ్ S/W Corner 248 గ, G+2 మంచి రెంట్ వచ్చు బిల్డింగ్ అమ్మబడును. Cell: 9000423355.

HNK, PGR గార్డెన్స్ 100ft రోడ్డు న్యూడాక్టర్స్ కాలనీ, న్యూరిజిస్ట్రార్ ఆఫీస్ ప్రక్క గల్లీలో 300 Sq. Yrds North Face ప్లాట్ అమ్మబడును. 9849151957.

అయ్యప్ప టెంపుల్ ములుగు రోడ్ ఆకృతి ఎన్‌క్లేవ్ 110 గజ॥ ఓపెన్ ప్లాట్ East Face D.P Layout కలదు. Cell: 9182957296, 9704188242.

COMMERCIAL SPACE FOR SALE

Commercial ప్లాట్ సేల్ 392 చ॥గ॥ 82 పొడవు X 43 రోడ్ సైడ్, సెంట్రల్ బ్యాంక్ ప్రక్కన బాలసముద్రం Opp: పార్క్ Bank సైడ్ పార్క్. నో బ్రోకర్స్. సంప్ర॥ 9866455449, 9849071388.

SHOP FOR SALE

Shop for Sale Urgent, Shop No:4, Sai Pooja Complex, Beside: Reddy Chicken Center, Kishanpura, Naimnagar. ✆ 9701540500.

LEASE

Commercial Plot Available 6000 Yards Near Shakshi Paper Office, Rampur, Hanamkonda. Cell: 8330938112.

Commercial Space Available 3600 Sq.Y Including 2 Commercial Sheds Suitable for Showrooms, Godowns etc, Main Road, Mulugu X Road, Warangal. Cell: 9154983214, 8330938112.

LEASE/ RENT

Total Building 3 floors Each Floor 2000 Sft. Ready to occupy with false Ceiling work done Lift, Cellar, Pent House available. Beside DPS Primary School, Prashanthnagar. ✆ 6302894889.

హన్మకొండ బాలసముద్రం మేన్‌రోడ్ న్యూబస్టాండ్ దగ్గర సెల్లార్ 4 ఫ్లోర్స్ 26000 Sft బిల్డింగ్ హాస్పిటల్/ కార్పొరేట్ బిజినెస్‌లకు కిరాయికి కలదు. సెల్: 9908829988.

WANTED

ప్రముఖ నిర్మాణ సంస్థకు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి నగరాలలో అపార్ట్‌మెంట్స్ నిర్మాణం కొరకు స్థలం కావలెను. ✆ 82977 01800.

FARM HOUSES

ఫామ్ హౌస్ అమ్మబడును రఘునాథ్‌పల్లి నుండి కాంచనపల్లి పోవుదారిలో అర ఎకరం ఫామ్ హౌస్ అమ్మబడును. Contact: 8498988855.

TO LET

COMMERCIAL

Rent/Lease Commercial Space For Hospital 1800 S.Ft., Ground Floor at Kakaji Colony, Near Chowrastha, Hanamkonda. Cell: 99122 25555.

Commercial Space for Rent 2250 Sft Fully Furnished Office Space Available for Rent NGOs Colony, Main Road, Near Sumangali Function Hall, HNK. ✆ 9502299500, 9849155229.

S.V.N Roadలో కాకతీయ టాకీసు ప్రక్కన Indian Bank పైన 850 గల Hall చిట్‌ఫండ్స్ ఆఫీసులకు షాపింగ్‌లకు కిరాయికి ఇవ్వబడును. Cont: 9700721220.

వరంగల్ హంటర్ రోడ్ కోలంబో మెడికల్ కాలేజి ఎదురుగా మెయిన్ రోడ్‌పై షోరూంకు అనుకూలంగా 10,000 Sft కమర్షియల్ స్పేస్ రెంట్‌కు కలదు. ✆ 9652428987.

హన్మకొండ కాకాజీ కాలనీ వీణా మెడికేర్ ఎదురుగా మెయిన్ రోడ్‌కు 25X12 Feets గల షట్టర్ కిరాయికి ఇవ్వబడును. వివరాలకై సంప్ర॥ 8341436060.

SECOND SALE

మంచి రన్నింగ్ కండీషన్‌లో కంప్యూటర్లు (30) (Acer Duel Core-9,000/-), New 15-10th (30,500/-), ప్రింటర్లు-EPSON M100 (6,000) అమ్మబడును. సంప్ర॥ 9948441733, 9666337683.

JOBS

Wanted Civil Engineer's Male Only + Marketing Executives for Sai Manikanta Reddy, Mix Concrete Diploma/ B.Tech Civil with 2-4Yrs Experience. Drop your Resume on Whatsapp No's: 7670956668, 7330871166, 8555890439, 9849277408.

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబంనందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220

45 సం||లు వయస్సు పైబడి పాస్‌పోర్ట్ కలిగి ఉండి ఇంటిపని, వంటపని చేయుటకు ఒక మహిళకు మంచి అవకాశం కలదు. సంప్ర|| 9849699305.

ఫైనాన్స్ ఆఫీస్‌లో పనిచేయుటకు Collection Executives Urgent గా కావలెను. T/W Must, Age: 35 లోపు. సంప్ర॥ 8309023090, 8522078842.

Select Bajaj, Hunter Road, Hanumakonda Hiring 1) Wanted Sales Executives (Male) Fresher or Experience, 2) Wanted Drivers Heavy Vehicle Driving Experience Required to Drive Truck. ✆ 9000102444.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో॥ Hyd. 8317512135.

వరంగల్ నగరంలో ప్రముఖ సంస్థ వారు నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్స్ సేల్స్ రంగంలో అనుభవం గల డిగ్రీ చదివిన ఎగ్జిక్యూటివ్స్ వెంటనే కావలెను. సెల్: 8886116111.

త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 17K. ✆ 85209 80099, 85208 74499.

Hydలో 5 స్టార్ హోటల్స్, మల్టిపెక్స్ మాల్స్, సర్వీస్ బాయ్స్ & గర్ల్స్. 16000/- to 24000/- ఫ్రీ రూం+మీల్స్. సె.గార్డ్స్, సూ.వైజర్స్. Ph: 8466882075, 9703006077

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం||ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

ప్రముఖ ISO సర్టిఫికేట్ గల కంపెనీలో పనిచేయుటకు మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ స్త్రీ/ పు కావలెను. ప్రతి నెల లక్ష ఇన్‌కం VRS రిటైర్మెంట్ వారికి కూడా ప్రాధాన్యత. సం॥ 9866137009.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

ఫైర్ వర్క్స్ షాప్‌లలో పనిచేయుటకు హెల్పర్స్, లేబర్స్ & బాయ్స్ కావలెను. **₹700/- ఇవ్వబడును.** @ హైదరాబాద్ ★ ఉచిత వసతి. 8985612927/ 8688965665.

FACULTY/ TEACHERS

Teachers For Physical Sciences, Computers, English For Higher Classes For School in Bommalaramaram and Rampally also required Primary Teachers . ✆: 9182817593/ 9989976592, Email: rpseth1946@gmail.com

DRIVERS

EVZIP Mobility, Wanted Drivers (60) at Gachibowli, Hyderabad. 12 Hours Duty. Free Food during Duty Hours. Decent Salary. Call: 9390051628, 9390373549.

డ్రైవర్లు కావలెను. 4సం॥ల అనుభవం ఉన్నవారు కోకపేటలోని ప్రముఖ కార్పొరేట్ ఆఫీస్‌కి. మంచి జీతం+ 2వీలర్+ రూం+ భో॥ ఫ్రీ.. వ.35 లోపు. Ph: 7416396781.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu


డోర్నకల్ యాదవ్‌నగర్‌లో అన్నపూర్ణదేవి అవతారంలో


నాగేంద్రస్వామి ఆలయంలో కూరగాయలతో..


కొమ్ములవంచ గ్రామంలో..


శ్రీ లక్ష్మీదుర్గా మహిళా కమిటీ ఆధ్వర్యంలో



అన్నపూర్ణాదేవిగా


రేపోణిలో


బయ్యారంలో శాకాంబరిగా

జగజ్జననీ...లోక పావని

డోర్నకల్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇక్కడి యాదవ్‌నగర్‌లోని దుర్గామాత శనివారం అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అన్నదానం నిర్వహించారు.
న్యూస్‌టుడే, యంత్రాంగం


మరిపెడ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో


చిల్లంచర్ల గ్రామంలో


మహబూబాబాద్ వాసవి ఆలయంలో...


గుండెపుడి గ్రామంలో

మేమున్నాం.. మీకు తోడుగా
మహబూబాబాద్ టౌన్: 98859 29762, మహబూబాబాద్: 9441084123, తొర్రూరు టౌన్: 97019 14499
డోర్నకల్: 94405 15786, మరిపెడ: 80085 74823

కాలువ పరిశుభ్రం

స్పందనకు వందనం

డోర్నకల్, న్యూస్‌టుడే: డోర్నకల్ లోని అంబేడ్కర్‌నగర్‌లో గల కాలువను సిబ్బంది శనివారం శుభ్రం చేశారు. మురుగు తొలగింపుతో దుర్వాసన నుంచి విముక్తి కలిగిందని స్థానికులు తెలిపారు.

నాణ్యమైన ఎరువులు విక్రయించాలి

గూడూరు, న్యూస్‌టుడే: దుకాణదారులు రైతులకు నాణ్యమైన ఎరువులను విక్రయించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల అన్నారు. శీలంపేట, బొడ్డుగొండ గ్రామాలలో ఉన్న ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. విజయ నిర్మల మాట్లాడుతూ.. స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు బోర్డుపై ప్రదర్శించాలన్నారు. దుకాణదారులు ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారా విక్రయించాలని అన్నారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. మండల వ్యవసాయశాఖ అధికారి అబ్దుల్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల

కారు బోల్తాపడి ఒకరి దుర్మరణం


బత్తిని రవీందర్‌గౌడ్

మద్దిరాల, న్యూస్‌టుడే: సూర్యాపేట జిల్లా మద్దిరాలలో జాతీయ రహదారి-365పై శనివారం కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో మహబూబాబాద్‌కు చెందిన బోర్‌వెల్ యజమాని బత్తిని రవీందర్‌గౌడ్(55) మృతిచెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రవీందర్‌గౌడ్ కారులో మరో ముగ్గురితో కలిసి నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్నారు. రెడ్డిగూడెం శివారులో వర్షం కురవడంతో కారు అద్దాల్లోంచి దారి కనిపించక వాహనం అదుపుతప్పి పక్కనున్న గుంతలోకి దూసుకెళ్లి బోల్తాపడింది.

టవర్ తొలగించాలని వినతి

మహబూబాబాద్ టౌన్: స్థానిక అడ్వొకేట్ కాలనీలోని సిగ్నల్ టవర్‌ను తొలగించాలని శనివారం కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కాలనీ అధ్యక్షుడు పల్లా రమాచంద్రరెడ్డి మాట్లాడుతూ టవర్ రేడియేషన్‌తో కాలనీవాసులు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోపించారు.

ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు న్యాయం చేయరూ..

మహబూబాబాద్ టౌన్, న్యూస్‌టుడే: డీఎస్సీ 2024లో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు సరైన న్యాయం చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జాతీయ కమిటీ ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య, రాష్ట్ర కార్యదర్శి చాగంటి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఫాతిమా హైస్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న 2024 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కేంద్రాన్ని సంఘం బాధ్యులు సందర్శించారు. రామయ్య, ప్రభాకర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ నియమనిబంధనలు పాటించకపోవడంతో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మాలోతు శివనాయక్, జిల్లా అధ్యక్షుడు మద్రునాయక్, నాయకులు పాల్గొన్నారు.

మిగిలిన ఖాళీలను భర్తీ చేయాలని వినతి

మహబూబాబాద్,: గురుకులాల్లో జూనియర్, డిగ్రీ లెక్చరర్ ఉద్యోగాల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్‌లో 9,210 ఖాళీలకు సుమారు 3 వేల పైగా పోస్టులు బ్యాక్‌లాగ్ అయ్యే అవకాశం ఉందనిచ ఆ మిగిలిన ఖాళీలను భర్తీ చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ గురుకుల ఉద్యోగాల అర్హత పొందిన అభ్యర్థులు శనివారం ఎంపీ బలరాంనాయక్‌ను కలిసి వినతి పత్రం అందించారు.

ఉపాధి హామీలో రూ.6,76,475 అవినీతి

చిన్నగూడూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పది గ్రామ పంచాయతీల్లో రూ.6,76,475 అవినీతి జరిగినట్లు గుర్తించి రికవరీకి అదేశించినట్లు ఏపీడీ శాంతికుమారి తెలిపారు. పనులపై మండల సామాజిక ఆడిట్ సమావేశం మండల పరిషత్ కార్యాలయం అవరణలో శనివారం జరిగింది. ఉగ్గంపల్లిలో సామాజిక ఆడిట్ బృందం ఇంటింటా సర్వే చేయకుండా ఒక చోట కూర్చొని స్థానికుల నుంచి నకిలీ సంతకాలు సేకరించారు అని గ్రామ మాజీ సర్పంచి మంజుల సభలో అధికారులకు వివరించారు. సంబంధిత ఎఫ్‌ఏలు, కార్యదర్శులు, టీఏలను బాధ్యులుగా చేస్తూ రికవరీకి అదేశించినట్లు శాంతికుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ ఆదాం, ఎంపీడీవో రామరావు, సిబ్బంది నరేష్ తదితరులు ఉన్నారు.

ఎండిన చెట్ల తొలగింపు


ఈనాడు కథనానికి స్పందన

ఎండిపోయి పడిపోయేందుకు సిద్ధంగా ఉన్న చెట్లు మహబూబాబాద్- ఇల్లెందు రహదారిలో ప్రమాదకరంగా మారాయని 'మానుపడితే ప్రమాదమే' శీర్షికతో సెప్టెంబర్ 30న ఈనాడులో ప్రచురితమైన కథనానికి పర్యావరణ అధికారి గుజ్జు క్రాంతి స్పందించారు. శనివారం మున్సిపల్ సిబ్బందితో రహదారికి ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న ఎండిపోయిన చెట్లను తొలగించేలా చర్యలు తీసుకున్నారు. - **మహబూబాబాద్ టౌన్, న్యూస్‌టుడే:**

ఎంపీ ఈటలకు స్వాగతం

తొర్రూరు, న్యూస్‌టుడే: ఎంపీ ఈటల రాజేందర్ శనివారం ఊకల్లుతండాకు వెళ్తుండగా తొర్రూరులో భాజపా నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. శాలువా



కప్పి సన్మానించారు. పార్టీ నాయకులు కుమార్, రవిబాబు, నవీన్, రాజేష్, పూర్ణచందర్, మహేష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు

నెహ్రూసెంటర్, న్యూస్‌టుడే: స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో శనివారం (నానే బియ్యం)నాలుగో రోజు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థినులు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో సంబరాలు జరుపుకున్నారు. కళాశాల కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు తెలియజేశారు.

వికాస్ కళాశాలలో

మహబూబాబాద్ టౌన్: స్థానిక వికాస్ డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థినులు బతుకమ్మ వేడుక నిర్వహించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థినులు బతుకమ్మల వద్ద ఆడి పాడారు. కళాశాల కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ ఇందిర మాట్లాడుతూ బతుకమ్మ పండగ తెలంగాణ సంస్కృతికి పట్టుకొమ్మ లాంటిదన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం వీరన్న, వెంకన్న, అరుణ, నవీన్, సునీత, యుగేందర్, కిషన్, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

ఆడి.. బహుమతులు పొంది..

డోర్నకల్: డోర్నకల్‌లోని సుభాష్ వీధిలో బతుకమ్మ ఆడిన చిన్నారులు, మహిళలు బహుమతులు పొందారు. పుర వార్డు కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మి, శ్రీనివాస్ దంపతులు, వ్యాపారి ఎదమకంటి రవి శనివారం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అందరిలోకెల్లా మెరుగైన ప్రదర్శన కనబరిచిన ఉమాదేవి అనే మహిళకు మిక్సీ అందించారు. భాగస్వాములైన ఇతరులకు బహుమతులు ప్రదానం చేశారు. మహిళలు, చిన్నారులు కేరింతలతో సందడి చేశారు.


బహుమతులతో చిన్నారులు, మహిళలు


బతుకమ్మలతో నలంద డిగ్రీ కళాశాల విద్యార్థినులు


వికాస్ కళాశాలలలో..


గార్ల సీహెచ్‌సీలో ..

గార్ల సీహెచ్‌సీలో ..

గార్ల: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం(సీహెచ్‌సీ)లో శనివారం బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. వివిధ రకాలైన పూలతో బతుకమ్మలను సుందరంగా పేర్చారు. ఆట, పాటలతో ఆనందోత్సాహాలను జరుపుకున్నారు. నర్సింగ్ ఆఫీసర్లు స్వాతి, రమాదేవి, సవిత, ఫార్మాసిస్టు జ్యోతి, నాగమణి, సరిత, వైద్య, పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు.

దొంగల ముఠా అరెస్టు

సూర్యాపేట నేరవిభాగం, న్యూస్‌టుడే: తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల దొంగల ముఠాను సూర్యాపేట గ్రామీణ పోలీసులు పట్టుకున్నారు. నిందితుల వివరాలను డీఎస్పీ రవి శనివారం వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మునగలవీడు గ్రామానికి చెందిన దాసరి మురళి, దాసరి జంపయ్య, మాదగాని సుమన్, రాజులకొత్తపల్లికి చెందిన అంగడి సురేష్ కలిసి ముఠాగా ఏర్పడి రాత్రి తాళంవేసిన ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. సూర్యాపేటలోని జనగామ చౌరస్తాలో వాహనాల తనిఖీలో భాగంగా శుక్రవారం అనుమానాస్పదంగా కనిపించటంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా 13 ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నట్లు డీఎస్పీ వివరించారు. నలుగురి నిందితులలో దాసరి మురళీ అలియాస్ మురళీకృష్ణపై నెల్లికుదురు పోలీసులు పీడీయాక్ట్ కేసు పెట్టగా 15 నెలలుగా హైదరాబాద్‌లోని చర్లపల్లి జైలులో ఉండి వచ్చినట్లు తెలిపారు. నిందితుల నుంచి నుంచి పది తులాల బంగారం, 75 తులాల వెండి, నాలుగు చరవాణులు, ఆటో, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీన పర్చుకున్నామని డీఎస్పీ తెలిపారు.

8న మెగా ఉద్యోగ మేళా

నెహ్రూసెంటర్, న్యూస్‌టుడే: ఈనెల 8న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎ.బి వేడుకల మందిరంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా ఉద్యోగ మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని పట్టణ సీఐ పెండ్యాల దేవేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. త్రెడ్జ్ ఐటీ గ్రూమింగ్ ఎక్సలెన్స్ సంస్థ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ మేళాలో 40కి పైగా కంపెనీలు పాల్గొంటాయన్నారు. పది,. ఇంటర్, డిప్లొమా, ఐటీఐ, డిగ్రీ ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్, ఫార్మసీ విద్యార్హత కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

నిందితుల అరెస్టు

మరిపెడ, న్యూస్‌టుడే: మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన మురారి మహేష్ ఆత్మహత్యకు కారకులైన నిందితులను శనివారం మరిపెడ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మురారి మహేష్ సెప్టెంబర్ 22న క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతిచెందాడు. గ్రామానికి చెందిన నిందితులు గడ్డం శివకుమార్, శైలజ, వీరన్న, అభిసారిక కారకులని మృతుడి తండ్రి వెంకన్న ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదైంది.

కేవీపీఎస్ జెండా ఆవిష్కరణ

మహబూబాబాద్ టౌన్: కేవీపీఎస్ ఆవిర్భావ వారోత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా శనివారం పట్టణంలోని 29, 30 వార్డుల్లో వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్ జిల్లా కమిటీ బాధ్యుల ఆధ్వర్యంలో జెండాల ఆవిష్కరణ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మహేశ్ హాజరయ్యారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 8008001791
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9652211356

దుర్గామాతకు శతాధిక రుద్రాభిషేకం

కేసముద్రం, న్యూస్‌టుడే: స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం సామూహిక మహాన్యాసపూర్వక శతాధిక రుద్రాభిషేకం నిర్వహించారు. మూడో రోజైన శనివారం అమ్మవారు కాత్యాయని దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో భాగంగా 96 రకాల ఔషధి పత్రి, పలు రకాల పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో సామ ప్రసాద్, సాగర్, రవి, సంతోష్, నాగేశ్వరాచారి, శ్రీకాంత్, ప్రకాష్, వేణు గోపాలాచారి పాల్గొన్నారు.



13 నుంచి ధ్వజస్తంభం ప్రతిష్ఠ మహోత్సవాలు

గార్ల, న్యూస్‌టుడే: మర్రిగూడెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 13 నుంచి 16 దాకా నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలను నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య, దేవాదాయ శాఖ ఈవో సమత తెలిపారు. ఆలయ ప్రాంగణంలో శనివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు. 16న ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ఉదయం 8.15 గంటలకు యాదాద్రి ప్రధానార్చకులు డాక్టర్ లక్ష్మీనర్సింహాచార్యులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ధ్వజస్తంభ దాతలు ఎన్‌ఆర్‌ఐలు డాక్టర్ పులిగోపాలరెడ్డి, ప్రమీలరెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

'కాకా'కు కలెక్టర్ నివాళి

మహబూబాబాద్, న్యూస్‌టుడే: కేంద్ర మాజీ మంత్రి, దివంగత ఎంపీ గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో శనివారం కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ వెంకటస్వామి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా రాష్ట్ర, కేంద్ర మంత్రిగా పేదల సంక్షేమం కోసం కృషి చేశారన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖాధికారి నరసింహస్వామి, డీసీవో వెంకటేశ్వర్లు, భూగర్భ జలవనరుల శాఖ డీడీ సురేష్, జిల్లా ఉద్యాన శాఖాధికారి మరియన్న, డీఏవో విజయనిర్మల, కలెక్టరేట్ పర్యవేక్షకుడు బాలకిషన్ పాల్గొన్నారు.

ఇనుగుర్తి: మాల మహానాడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. కాకా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.


కలెక్టరేట్‌లో వెంకటస్వామి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

పైపులైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

బయ్యారం, న్యూస్‌టుడే: మండలంలోని జీకేపేటలో పలు కాలనీల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన పైపులైన్ నిర్మాణానికి ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నిధుల నుంచి సుమారు రూ.5లక్షల నిధులతో ఈ పైపులైన్ ఏర్పాటు చేయనున్నారు. కార్యక్రమంలో ప్రవీణ్‌నాయక్, రామ్మూర్తి, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

డోర్నకల్, న్యూస్‌టుడే: చిల్కోడు ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎస్‌జీఎఫ్ అండర్-17 పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఫుట్‌బాల్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో పోటీలకు ఎంపికయ్యారు. అత్యుత్తమ ప్రతిభతో ఆర్.షణ్ముఖప్రియ, బి.దీపిక, పి.గీతిక మెదక్‌లో 6-8 తేదీల మధ్య జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు ప్రిన్సిపల్ గోవర్ధన్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతలుగా నిలవాలని విద్యార్థులను అభినందించారు.


ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్, పీడీ

దొరవారి తిమ్మాపురాన్ని పరిశీలించిన ఆర్డీవో

గూడూరు, న్యూస్‌టుడే: మట్టెవాడ పంచాయితీ పరిధిలోని దొరవారి తిమ్మాపురంను ఆర్డీవో అలివేలు శనివారం పరిశీలించారు. దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారి తిమ్మాపురానికి సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ట్రాక్టర్ సహాయంతో అక్కడికి చేరుకున్నారు. 28 ఇళ్లల్లో 108 మంది జనాభా గల గ్రామంలో 69 మంది ఓటర్లు ఉంటారు. వీరు ఎన్నికల సమయంలో సుమారు 18 కిలోమీటర్లు ప్రయాణించి తమ ఓటుహక్కును వినియోగించుకోవాల్సి వస్తుంది. పోలింగ్ సమయంలో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా దొరవారి తిమ్మాపురంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రం, శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాలను ఆర్డీవో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమకు సరైన మౌలిక వసతులు, రోడ్డు సౌకర్యం కల్పించాలని అధికారులను వేడుకున్నారు. దొరవారి తిమ్మాపురం గ్రామంపై అధికారులు కలెక్టర్‌కు నివేదిక తయారు చేసి సమర్పించనున్నారు. తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.


ట్రాక్టర్‌లో వెళ్తున్న ఆర్డీవో అలివేలు, తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ మల్లయ్య, తదితరులు

నిలిచిన ఏకలవ్య పాఠశాల పనులు

గూడూరు, న్యూస్‌టుడే: ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల పనులు నిలిచాయి. మొదటి నుంచి భూమిని కోల్పోతున్న బాధిత రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో స్టే విధించినట్లు రైతులు తెలిపారు. ఇదిలా ఉండగా శనివారం నిర్మాణ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిలాఫలకం, కాంట్రాక్టర్ ఏర్పాటు చేసుకున్న షెడ్డు నేలమట్టమవడంతో బాధిత రైతులే ఈ పని చేసినట్లు అధికారులు భావిస్తున్నారు.


ధ్వంసమైన శిలాఫలకం

ఝాన్సీరెడ్డికి నేతల పరామర్శ

తొర్రూరు, న్యూస్‌టుడే: ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని శనివారం ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన వెంట తొర్రూరు పీఏసీఎస్ ఛైర్మన్ కాకిరాల హరిప్రసాదు, పార్టీ నాయకులు ఉన్నారు.


ఝాన్సీరెడ్డితో మాట్లాడుతున్న సీఎం సలహాదారు నరేందర్‌రెడ్డి

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

తొర్రూరు, న్యూస్‌టుడే: ఇటీవల తొర్రూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కంఠాయపాలెం ఈజీఎస్ క్షేత్ర సహాయాధికారి వి.రమేష్ కుటుంబానికి జిల్లాలోని ఏపీవోలు, ఈసీలు, టీఏ, ఎఫ్‌ఏలు చేయూత అందించారు. రమేష్ ఇద్దరు కుమార్తెల పేరిట తపాలా కార్యాలయంలో రూ.39 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఆ పత్రాలను శనివారం రమేష్ కుమార్తెలకు అందజేశారు. కార్యక్రమంలో టీఏల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ, ఎఫ్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు గాంధీ, కుమార్, సతీష్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణంలోనే చెత్తనిల్వలు!



ఇది దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం శివారు చింతలబోడు వద్ద ఏర్పాటుచేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణం. ఎటువంటి ఆటలు ఆడకపోతుండటంతో గ్రామంలో సేకరించిన చెత్త, చెదారాన్నంతా తీసుకొచ్చి ఈ ప్రాంగణం ఆవరణలో పోస్తుండటంతో చెత్తకు నిలయంగా మారింది. డంపింగ్‌యార్డుగా మారిన క్రీడా ప్రాంగణాన్ని బాగుచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా డంపింగ్‌యార్డుకు ప్రత్యేక స్థలం కేటాయించినట్లయితే సమస్య తీరుతుందన్నారు. --దంతాలపల్లి, న్యూస్‌టుడే

(c) eenadu